క్లుప్తంగా

ఇంటర్ ఫలితాల్లో 'కొట్టం' విద్యార్థుల ప్రతిభ

గద్వాల: జిల్లా కేంద్రంలోని కొట్టం మాణిక్యమ్మ జూనియర్ కళాశాల విద్యార్థులు మంగళవారం వెలువడిన ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటారు. సీనియర్ బైపీసీ విభాగంలో అఫ్రీన్ సుల్తానా 989/1000, ఫరియా 979/1000 మార్కులు సాధించి టాపర్లుగా నిలిచారు. సీనియర్ ఎంపీసీ విభాగంలో శరణ్య 984/1000, జుహర ఫాత్ 984/1000, నేహ 983/1000 మార్కులతో సత్తా చాటారు. జూనియర్ ఎంపీసీ విభాగంలో అరుణ్‌బాబు 464/470, సౌమ్య 459/470 మార్కులు సాధించి ప్రతిభ కనబరిచారు. జూనియర్ బైపీసీ విభాగంలో నిఖిలేశ్వర్ 434/440, మహీన్ 434/440, నవిత 434/440 మార్కులతో కళాశాల టాపర్‌గా నిలిచారు. వీరిని కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు అభినందించారు.

భక్తిశ్రద్ధలతో ఈదమ్మ దేవర



ఉండవెల్లి: మండల కేంద్రంలో మంగళవారం ఈదమ్మ దేవర రైతు సంఘం సభ్యుల ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు, వస్తువులు, నైవేద్యాలతో మేళతాళాల మధ్య ఊరేగింపుగా వెళ్లారు. భక్తులు నృత్యాలు చేస్తూ భక్తి పారవశ్యంలో మునిగారు. అనంతరం గ్రామ దేవతలకు నైవేద్యాలు సమర్పించారు. కార్యక్రమంలో రైతు సంఘం సభ్యులు ముత్యాల్ రెడ్డి, రాముకోటి రెడ్డి, కొండన్న, వెంకటేశ్వర్లు, చిన్న నాగేంద్రం, వెంకటేశ్వర్లు గౌడ్, పాండురంగా రావు, శివారెడ్డి, ఎంపీటీసీలు సుంకన్న, రాజశేఖర్, పాల్గొన్నారు.

ఉపాధిహామీ సామాజిక తనిఖీ



కేటీదొడ్డి: మండలంలోని పలు గ్రామాలలో మూడు రోజుల నుంచి ఉపాధి హామీ పథకం పనులపై సోషల్ అడిట్ సభ్యులు మంగళవారం మల్లాపురంతండా, తూర్పుతండా, పూజారితండా, గువ్వలదిన్నె, రంగాపురం, వెంకటాపురం, సోంపురం గ్రామాల్లోని పర్యటించారు. అనంతరం గ్రామసభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఉపాధి కూలీల నుంచి అభిప్రాయాలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు, టీఏలు, ఫీల్డ్ అసిస్టెంట్స్, తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలను అరికట్టాలి



మానవపాడు: బాల్య వివాహాలను అరికట్టాలని ఎంపీడీఓ రమణరావు సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని కలెక్టర్ ఆదేశాల మేరకు చందూరులో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గర్భిణులు, చిన్నారులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎలా అధిగమించాలో అవగాహన కల్పించారు. బాలింతలు తీసుకోవాల్సి ఆరోగ్య జాగ్రత్తలను వివరించారు. పిల్లలు పనులకు వెళ్లకుండా పాఠశాలకు వెళ్లే విధంగా తల్లిదండ్రులు సహకరించాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీఎం కోటేశ్వరమ్మ, మహ్మద్, పీఎస్‌లు తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్‌కు నివాళి



రాజోళి: మండలంలోని పెద్ద ధన్వాడ సర్పంచ్ మార్తమ్మ దశదినకర్మకు మంగళవారం పలువురు ప్రముఖులు, నాయకులు హాజరయ్యారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ సాయిచంద్ ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్, రాష్ట్ర ఓబీసీ కార్యదర్శి షేక్షావళి, జెడ్పీటీసీ సుగుణమ్మ, ఆయా గ్రామాల సర్పంచులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు హాజరయ్యారు. కార్యక్రమంలో ఎంపీపీ మరియమ్మ, నతానియేల్, అలెగ్జాండర్ తదితరులు పాల్గొన్నారు.

గొర్రెల కాపరులను ఆదుకోవాలి

ఉండవెల్లి: మండల కేంద్రంలోని కుక్కల దాడిలో మరణించిన గొర్రెల యజమానులను ఆదుకోవాలని గొర్రెల, మేకల పెంపకదారుల సంఘం జిల్లా కన్వీనర్ ఈదన్న మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలోని బస్వాపురం, కంచుపాడు, ఉండవెల్లి గ్రామాల్లో అధికంగా గొర్రెలు మృతి చెందాయని తెలిపారు.

ప్రతిభ చూపిన ప్రభుత్వ విద్యార్థులు



గాయత్రి (973) (జిల్లా మొదటి ర్యాంకు)



పీజీ నందిని(968) (జిల్లా సెకండ్ ర్యాంకు)



సి.హెచ్ కృష్ణకుమార్(977)



ఎ. విజయ్ (985)



స్వామి జితేందర్(428)



ఇందు (983)



లైకా (953)



గాయత్రి (955)



నందిని (445)



ఎండీ సాధియా, బైపీసీ 975/1000



పింజరి భాను బైపీసీ 970/1000

గట్టు: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు మంగళవారం వెలువడిన ఇంటర్ ఫలితాల్లో విద్యార్థులు ప్రతిభ చాటారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎంపీహెచ్‌డబ్ల్యూ కోర్సులో గాయత్రి 973/1000 జిల్లా టాపర్‌గా, పీజీ నందిని 968/1000 ద్వితీయ స్థానంలో నిలిచారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో 156 మంది విద్యార్థులకుగాను 124 మంది ఉత్తీర్ణత సాధించగా, ద్వితీయ సంవత్సరంలో 135 మంది విద్యార్థులకు 111 మంది ఉత్తీర్ణులయ్యారు. కస్తూర్బా పాఠశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం (ఎంపీసీ, బైపీసీ) విభాగాల్లో 74 మందికి 54 మంది, ద్వితీయ సంవత్సరంలో 60 మందికి 53 మంది విద్యార్థినులు ఉత్తీర్ణత సాధించారు. గురుకుల పాఠశాలలో మొదటి సంవత్సరంలో 79 మందికి 73 మంది విద్యార్థులు, ద్వితీయ సంవత్సరంలో 76 మంది విద్యార్థులకు 73 మంది ఉత్తీర్ణులయ్యారు.

ఎర్రవల్లిచౌరస్తా: ఇటిక్యాల మండలంలోని బీచుపల్లి గురుకుల కళాశాలలో సీనియర్ ఎంపీసీలో సి.హెచ్ కృష్ణకుమార్ 977, బి. నీలేంద్ర 972 మార్కులు, సీనియర్ బైపీసీలో ఎ. విజయ్ 985, సునీల్ చౌహాన్ 959 మార్కులు సాధించారు. అదేవిధంగా జూనియర్ ఎంపీసీలో కె. శ్రీనాథ్ 466, ఎస్. నవదీప్ 459 మార్కులు, బైపీసీలో బి. స్వామి జితేందర్ 428, కె. శివకుమార్ 426 మార్కులు సాధించారు. ఇటిక్యాల సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో సీనియర్ ఇంటర్‌లో 89.33 శాతం, జూనియర్ ఇంటర్‌లో 66.66 శాతం ఉత్తీర్ణతను సాధించారు.

ఉండవెల్లి: మండలంలోని మైనార్టీ గురుకులలో 75 శాతం, మహాత్మా జ్యోతి రావు పూలే గురుకులలో 78.8 శాతం ఉత్తీర్ణులయ్యారు.

అయిజ: పట్టణంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరంలో సీఈసీ విభాగంలో 68 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఎంపీహెచ్‌డబ్ల్యూ విభాగంలో 89 శాతం ఉత్తీర్ణత సాధించారు.

శాంతినగర్: వడ్డేపల్లి కేజీబీవీ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరంలో 32 మంది, ద్వితీయ సంవత్సరంలో 36 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. రెండో సంవత్సరంలో గాయత్రి 955 మార్కులు, మొదటి సంవత్సరంలో నందిని 445 మార్కులు సాధించారు.

మల్దకల్: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో మొత్తం 76 మంది విద్యార్థులకు 64మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. అదే విధంగా మొదటి సంవత్సరంలో 77 మందికి 40 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఇంటర్ రెండో సంవత్సరంలో 84 శాతం ఉత్తీర్ణత సాధించగా, మొదటి సంవత్సరంలో 52 శాతం ఉత్తీర్ణత పాస్ అయ్యారు.

మానవపాడు: మండల కేంద్రంలోని గంగు వెంకట కృష్ణారెడ్డి మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల్లో చదువుతున్న ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 49.3 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఎండి. సాధియా, బైపీసీ విభాగంలో 975, పింజరి భాను బైపీసీ విభాగంలో 970, ఎండీ సమీర్ ఎంపీసీ 955 మార్కులు సాధించారు.

అలంపూర్ రూరల్: పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరంలో 33 మంది విద్యార్థులు, ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీ విభాగంలో 14 విద్యార్థులు, బైపీసీలో 21 విద్యార్థులు, సీఈసీ 14 విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. అదేవిధంగా పట్టణంలోని కస్తూర్బా ఇంటర్ కళాశాలలో 9 మంది విద్యార్థినులు పాస్

బీఎస్పీ రాజ్య స్థాపనే లక్ష్యం



మాయావతి చిత్రపటానికి పుష్పాభిషేకం చేస్తున్న బీఎస్పీ నాయకులు

ఎర్రవల్లిచౌరస్తా: రాష్ట్రంలో బీఎస్పీ రాజ్య స్థాపనే లక్ష్యమని జిల్లా ఇన్‌చార్జ్ ఎంజీ కృష్ణ అన్నారు. ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన భరోసా సభలో బీఎస్పీ అధినేత్రి మాయావతి బీఎస్పీ అభ్యర్థిగా రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను తెలంగాణ ముఖ్యమంత్రి ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం ఎర్రవల్లిచౌరస్తాలో మాయావతి చిత్రపటానికి పుష్పాభిషేకం చేశారు. అదేవిధంగా ఇటిక్యాల మండల కేంద్రంలో బీఎస్పీ నాయకుడు రాంబాబు ఆధ్వర్యంలో మాయావతి చిత్రపటానికి పుష్పాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు మణికుమార్, తిరుపాల్, ఉపేందర్, వినోద్, ఆంజనేయులు, యురాజు, లవన్న, కుమార్, బీసన్న, సవరన్న, మహిళలు, తదితరులు ఉన్నారు.

పచ్చిరొట్ట ఎరువులపై అవగాహన



ఎర్రవల్లిచౌరస్తా: ఇటిక్యాల మండలంలోని చాగాపురం రైతువేదికలో మంగళవారం పచ్చిరొట్ట ఎరువులపై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఈఓ భరత్ పచ్చిరొట్ట ఎరువుల వల్ల కలిగే లాభాలు, సాగు విధానంపై రైతులకు అవగాహన కల్పించారు. పచ్చిరొట్ట ఎరువులు తక్కువ ఖర్చుతో పంటకు ఎక్కువ పోషకాలను అందిస్తుందన్నారు. జనుము, జీలుగ, పిల్లి పెసర, అలసంద వంటి పైర్లను పొలంలో పెంచి పూమొగ్గ దశలోకి రాగానే భూమిలోకి కలియదున్నాలన్నారు. భూసారం పెరగడంతో పాటు పంటల దిగుబడి కూడా పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు, రైతులు, తదితరులు ఉన్నారు.

బాలికల హక్కులపై అవగాహన

అయిజ: బాలికల హక్కులపై అవగాహన కలిగి ఉండాలని ఎంపీడీఓ సాయిప్రకాష్ అన్నారు. మంగళవారం మండలంలోని బింగుదొడ్డిలో బాలల పరిరక్షణ విభాగం వారి ఆధ్వర్యంలో వీసీపీసీ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ సాయిప్రకాష్, స్పెషల్ ఆఫీసర్ షకీలా బాను హాజరై బాలికల హక్కులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ లీగల్ ఆఫీసర్ శివ, సర్పంచ్ సుజాత, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఘనంగా చర్చి వార్షికోత్సవం

ధరూరు: మండల కేంద్రంలోని ఎంబీ షాలము చర్చి 13వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంగళవారం ఉదయం చర్చిలో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పాస్టర్ నరేష్‌పాల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి శంషాబాద్‌లోని బైబిల్ మిషన్ కాపౌండ్‌కు చెందిన రెవ సీహెచ్ జోయల్ హాజరై వాక్య సందేశమిచ్చారు. సంఘంలోనూ, సహవాసంలోనూ అందరూ కలిసి మెలిసి ఉండాలని సూచించారు. అనంతరం కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డు చైర్‌పర్సన్ బండ్ల లక్ష్మీదేవి, బండ్ల చంద్రశేఖర్‌రెడ్డి, పాస్టర్లు జాన్ మక్బుల్, నెహెమ్యా, ఇశ్రాయేల్, థామస్ తదితరులు పాల్గొన్నారు.



వార్షికోత్సవ కేక్ కట్ చేస్తున్న పాస్టర్లు

క్రీడాపోటీలను విజయవంతం చేద్దాం



అయిజ: సీఎం కప్ 2023 పేర నిర్వహించే క్రీడాపోటీలను విజయవంతం చేద్దామని తహసీల్దార్ లక్ష్మి, ఎంపీడీఓ సాయిప్రకాష్ అన్నారు. మంగళవారం ఎంపీడీఓ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో వారు సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడారు. మండలంలో ఈనెల 15 నుంచి 17 వరకు క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

హోరాహోరీగా క్రీడా పోటీలు



అయిజ: స్వేరోస్ ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని తిక్క వీరేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి ఓపెన్ క్రికెట్ టోర్నమెంట్‌లో మంగళవారం వివిధ జట్లు హోరాహోరీగా తలపడ్డాయి. కార్యక్రమంలో ఆర్గనైజింగ్ కన్వీనర్ సోల పోగుల స్వాములు, స్వేరోస్ జిల్లా కోఆర్డినేటర్ కరుణాకర్, లీగ్ కోఆర్డినేటర్ అనిల్ కుమార్, పీఈటీలు సుబ్బన్న, సూర్య ప్రభాకర్, చంటి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సవరమ్మ జాతర

అమరచింత: పట్టణ శివారులో వెలసిన సవరమ్మ దేవత జాతర మంగళవారం ఘనంగా నిర్వహించారు. సోమవారం ఆలయం ఎదుట పందిరి వేసి పూజలు ప్రారంభించిన ఆలయ కమిటీ సభ్యులు మంగళవారం ఆలయంలోని మూల విరాట్‌లకు పవిత్ర జలాలతో అభిషేకం నిర్వహించారు. కుల, మతాలకు అతీతంగా గ్రామ దేవతగా పూజలందుకుంటున్న సవరమ్మ దేవతకు భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి అమ్మవారికి కోళ్లు, కొబ్బరికాయలు నైవేద్యంగా సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అమ్మవారి ఆలయాన్ని పూలతో అలంకరించారు. కుటుంబసభ్యులకు చల్లగా చూడాలని అమ్మవారిని వేడుకున్నారు. ఆలయానికి వస్తున్న భక్తులకు అసౌకర్యం కలుగకుండా నీటి వసతితో పాటు అమ్మవారిని ప్రత్యేకంగా దర్శించుకోనే అవకాశం కల్పించామని నిర్వాహకులు వెంకటేశ్వర్‌రెడ్డి, సత్యారెడ్డి, అరేందర్‌రెడ్డి తెలిపారు.

సీసీ రోడ్ల నిర్మాణ పనుల పరిశీలన

జోగుళాంబ శక్తిపీఠం: అలంపూర్ పురపాలకపరిధిలోని అన్నీ రహదారులను ఆధునికీకరిస్తామని మున్సిపల్ కమిషనర్ నిత్యానందం అన్నారు. మంగళవారం ఆయన ఆలయ పరిసరాలలో సీసీ రోడ్ల నిర్మాణ పనులను వైస్ చైర్మన్ శేఖర్‌రెడ్డితో కలిసి పరిశీలించారు. అమ్మవారి, స్వామి ఉత్సవాలలో భాగంగా ఊరేగింపులో ఎటువంటి ఇబ్బందులు రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ రంగ సంస్థలు దివాలా



సంగాలలో యాత్రను నిర్వహిస్తున్న నాయకులు

గద్వాల అర్బన్: కేంద్రంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత ప్రభుత్వ రంగ సంస్థలు దివాలా తీశాయని సీపీఐ జిల్లా కార్యదర్శి ఆంజనేయులు ఆరోపించారు. బీజేపీకో హఠావో దేశ్‌కు బచావ్ అంటూ సీపీఐ ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రజాపోరు యాత్రలో భాగంగా మంగళవారం మండలంలోని సంగాలలో యాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి ఇచ్చిన ఎన్నికల హామీలను విస్మరిస్తున్నారన్నారు. అచ్చే దిన్ అంటూ ధరలు పెంచుతూ పేదలు, సామాన్య, మధ్యతరగతి ప్రజలపై భారం మోపుతున్నారన్నారు. ప్రతి ఇంటికి సీపీఐ పేరుతో ప్రజలను చైతన్యవంతం చేస్తున్నామని, ప్రజలు సీపీఐ ప్రచార యాత్రలో అధిక సంఖ్యలో భాగస్వాములు కావాలని కోరారు. యాత్రలో నాయకులు రంగన్న, వినోద్, చెన్నయ్య, ఆశన్న తదితరులు ఉన్నారు.

ధరూరు : ఇంటింటి ప్రచార యాత్రలో భాగంగా మంగళవారం మండలంలోని మార్లబీడు, ర్యాలంపాడు తదితర గ్రామాల్లో కొనసాగింది. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి ఆంజనేయులు మాట్లాడారు. గ్యాస్, పెట్రోలు, డీజిల్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జ్ రంగన్న, ఆశన్న, చెన్నయ్య, కళాకారులు జీవన్, కాసిం, శ్రీనాథ్, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

పూర్తిస్థాయిలో ధాన్యం కొనుగోలు

గట్టు: రైతులు పండించిన ధాన్యాన్ని పూర్తిస్థాయిలో కొనుగోలు చేస్తామని పీఏసీఎస్ అధ్యక్షుడు వెంకటేష్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో పీఏసీఎస్‌లో యాసంగి వడ్ల కొనుగోలు కేంద్రాన్ని రైతుబంధు మండల అధ్యక్షుడు రామకృష్ణారెడ్డితో కలిసి ఆయన ప్రారంభించి మాట్లాడారు. ధాన్యాన్ని రైతులు కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని కోరారు. ఏ గ్రేడ్ ధాన్యానికి 2060, సీ గ్రేడ్ ధాన్యానికి 2040 మద్దతు ధరను చెల్లించి కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సహకార శాఖ అసిస్టెంట్ రిజిస్ట్రార్ మహేష్, ఏఈఓ తోహిద్, తిరుమలేష్, సహకార సిబ్బంది ఇస్మాయిల్‌బేగ్, నర్సింహులు, రామునాయుడు, బజారి, వెంకటేష్, మీసాల బజారి, నరేష్, నర్సింహులుగౌడ్, పెద్దరాముడు, నవీన్‌చారి, జయన్న వీరేష్ తదితరులు పాల్గొన్నారు.



గట్టులో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న పీఏసీఎస్ చైర్మన్

'ఉద్యోగుల జీవితాలతో చెలగాటం'



మాట్లాడుతున్న రామచంద్రారెడ్డి

అయిజ: సమస్యల పరిష్కారానికి శాంతియుతంగా సమ్మె చేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు మంగళవారం నాటికి విధుల్లో చేరకపోతే వేటు వేస్తామని ప్రభుత్వం హెచ్చరించడం దారుణమని బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉద్యోగుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటమాడుతోందని సరైన సమయంలో తగిన బుద్ధి చెప్తామన్నారు. నిరుద్యోగులందరికి డెడ్ లైన్ విధించిన బీఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలే 150 రోజుల డెడ్‌లైన్ విధించారని పేర్కొన్నారు. ప్రొబేషనరీ పీరియడ్ పూర్తైనా ఇప్పటివరకు జేపీఎస్‌లను రెగ్యులరైజ్ చేయకపోవడం ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమన్నారు. ఉద్యోగులకు అండగా ఉండి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు నరసింహయ్యశెట్టి, ప్రధాన కార్యదర్శులు భగత్ రెడ్డి, ప్రదీప్‌కుమార్, ఉపాధ్యక్షుడు లక్ష్మణ్‌గౌడ్, పట్టణ ఎస్సీ మోర్చా అధ్యక్షుడు ఆది తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు

శాంతినగర్: ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పిస్తామని జెడ్పీ సీఈఓ ముషాహిదాబేగం అన్నారు. మంగళవారం వడ్డేపల్లి మండలంలోని కొంకలలో మన ఊరు–మన బడి కార్యక్రమంలో భాగంగా చేపడుతున్న పనులను ఆమె పరిశీలించారు. నాణ్యతగా పనులు చేపట్టాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. అనంతరం గ్రామంలోని నర్సరీని పరిశీలించారు. మొక్కలు బాగా పెరిగేలా చూడాలని, క్రమం తప్పకుండా నీరు పెట్టాలని నిర్వాహకులకు సూచించారు. అదేవిధంగా ఏర్పాటు చేసిన బాలిక సంరక్షణ సమావేశానికి హాజరయ్యారు. ఆమె వెంట పంచాయతీ కార్యదర్శి ఓబులమ్మ, అంగన్‌వాడీ కార్యకర్తలు ఉన్నారు.



బాలిక సంరక్షణ సమావేశంలో మాట్లాడుతున్న జిల్లాపరిషత్ సీఈఓ ముషాహిదాబేగం

రాజ్యాంగ గ్రంథం అందించాలని వినతి



తహసీల్దార్ జయరాములుకు వినతిపత్రం అందజేస్తున్న డీఎస్పీ నాయకులు

శాంతినగర్: ప్రతి పౌరుడికి రాజ్యాంగ గ్రంథం ఉచితంగా అందించాలని కోరుతూ డీఎస్పీ ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్దార్ జయరాములుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సురేష్‌మహరాజ్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి భారత రాజ్యాంగ గ్రంథాలను ఉచితంగా ప్రజలకు అందించేలా చూడాలని కోరారు. దేశంలో ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులకు రాజ్యాంగంపై అవగాహన లేక ప్రజాస్వామ్యాన్ని కూనీ చేస్తున్నారని వివరించారు. కార్యక్రమంలో మహేష్, సందీప్, లక్ష్మణ్, భాస్కర్, సునీల్‌లు పాల్గొన్నారు.

అలంపూర రూరల్: దేశ పౌరులకు భారత రాజ్యాంగ గ్రంథాన్ని ఉచితంగా పంపిణీ చేయాలని ధర్మ సమాజ్ పార్టీ మండల ప్రచార కమిటీ సభ్యులు మంగళవారం ఆర్ఐలు శ్రీవాణి, మద్దిలేటి, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసులుకు వినతిపత్రం అందజేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యాంగ పంపిణీ చేయాలని కోరారు. కార్యక్రమంలో నరేష్, శివ, రఘు, అశోక్, రవి, శివ, అభిషేక్, బాబు, రామకృష్ణ, వేమన్న, కిశోర్, నాగేంద్రం తదితరులు ఉన్నారు.

ఉండవెల్లి: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో రాజ్యాంగాన్ని ఉచితం పంపిణీ చేయాలని కోరూత డీఎస్‌పీ ఆధ్వర్యంలో మంగళవారం డీటీ జయంతికి వినతి పత్రం అందజేశారు. మండల అధ్యక్షుడు నాగరాజు, నాయకులు వేమన, జయాకర్, ప్రవీణ్, సురేష్ పాల్గొన్నారు.

నిరుద్యోగులకు కాంగ్రెస్ భరోసా

అయిజ: యువతకు, నిరుద్యోగులకు కాంగ్రెస్ ప్రభుత్వం భరోసా కల్పిస్తుందని ఏఐసీసీ కార్యదర్శి సంపత్‌కుమార్ అన్నారు. మంగళవారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ 9 ఏళ్ల పాలనలో నిరుద్యోగం పెరిగిపోయి యువత నిరుత్సాహానికి గురవుతున్న తరుణంలో యువతకు భరోసా కల్పిస్తూ ప్రియాంక గాంధీ డిక్లరేషన్ ప్రకటించిందన్నారు. అమర వీరులకు రూ. 25 వేలు పింఛన్ సౌకర్యం కల్పిస్తామని, కళాశాల యువతులకు ఎలక్ట్రికల్ స్కూటీలు పంపిణీ చేస్తామన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర ఓబీసీ కార్యదర్శి శేక్షావలి ఆచారి, మద్దిలేటి, మైనర్ బాబు, మధు, బసవరాజు, పాండు రంగరాజు, దేవేంద్ర, కుమార్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్

ప్రతి నెల పరీక్షలు చేయించుకోవాలి



మల్దకల్‌లో వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్

మల్దకల్: ప్రతి నెలా వైద్య పరీక్షలు చేయించుకోవాలని డాక్టర్ స్వరూపరాణి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో వివిధ గ్రామాల నుంచి వచ్చిన గర్భిణీ, బాలింతలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ శ్రీధర్, జ్యోతి, ఏఎన్ఎం పాల్గొన్నారు.

అంధత్వ నివారణే లక్ష్యం



అమరవాయిలో పరీక్షలు నిర్వహిస్తున్న సిబ్బంది

గట్టు: అంధత్వ నివారణే ప్రభుత్వ లక్ష్యమని సర్పంచ్ కృష్ణవేణి, ఆలూరు ఎంపీటీసీ ఆనంద్‌గౌడ్ అన్నారు. మంగళవారం వాయిల్‌కుంటతండాలో కంటి వెలుగు శిబిరాన్ని వారు ప్రారంభించారు. తప్పెట్లమొర్సు, బల్గెర, వాయిల్‌కుంట తండాల్లో మొత్తం 426 మందికి కంటి పరీక్షలను నిర్వహించగా, 28 మందికి కంటి అద్దాలను పంపిణీ చేశారు. 33 మందికి కంటి అద్దాల కోసం ప్రతిపాదనలు పంపినట్లు వైద్యాధికారులు తెలిపారు. కార్యక్రమంలో వైద్యాధికారులు తిమ్మప్ప, నర్సింహులు, నర్స్, హెల్త్ సూపర్‌వైజర్లు మక్సూద్, స్వర్ణలత, బాలమ్మ, ఏఎన్ఎంలు రేష్మ, ఖేజీయా, భారతి, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

కేటీదొడ్డి: మండలంలోని మైలగడ్డ, వెంకటాపురం గ్రామాల్లో మంగళవారం కంటివెలుగు శిబిరాలను జెడ్పీటీసీ రాజశేఖర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహిస్తునట్లు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రామకృష్ణనాయుడు, డాక్టర్ ఆశ్విని, సర్పంచ్ రామకృష్ణ, ఆంజనేయులు, ఎంపీటీసీ శంకరమ్మ, నాయకులు శేఖర్, మహేష్ పాల్గొన్నారు.

మానవపాడు: మండలంలోని కొర్విపాడులో రెండోరోజు మంగళవారం 157 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా, 19 మందికి కంటి అద్దాలను పంపిణీ చేశారు. 27 కంటి అద్దాల కోసం రిఫర్ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ యాకుబ్‌బాషా, చంద్రన్న, శ్రావణి, లక్ష్మీనారాయణ, రాణి, ఆశలు, తదితరులు ఉన్నారు.



కేటీదొడ్డిలోని మైలగడ్డలో..

మల్దకల్: మండలంలోని అమరవాయిలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని సర్పంచ్ పద్మమ్మతో కలిసి ఎంపీపీ రాజారెడ్డి మంగళవారం ప్రారంభించారు. కంటి పరీక్షల కోసం వచ్చే ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలని వైద్య సిబ్బందికి వారు సూచించారు. కార్యక్రమంలో సింగిల్‌విండో అధ్యక్షుడు తిమ్మారెడ్డి, డాక్టర్లు నవీన్‌కుమార్, స్వరూపరాణి, ఎంపీటీసీ గోపాల్‌రెడ్డి, కృష్ణారెడ్డి, తిమ్మారెడ్డి, రంగన్న, చిన్నకిష్టన్న, మహేష్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.